# రైతు బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్యే సునీతారెడ్డి**

**కొల్చారం, ఆగస్టు 10(ప్రభాతవార్త):**
రైతు బీమా పథకాన్ని అర్హులైన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కొల్చారం మండల పరిధిలోని అన్ని గ్రామాల రైతులకు ఎమ్మెల్యే సునీతారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 5 జూన్ 2025 నాటికి భూభారతి పోర్టల్లో డిజిటల్ సైన్ చేసిన పట్టాదారులు మాత్రమే అర్హులని అన్నారు. అలాగే 18 నుంచి 59 సంవత్సరాల వయసు వుండాలని తెలిపారు. పుట్టిన తేదీ 14 ఆగస్టు 1966 నుంచి 14 ఆగస్టు 2007 వరకు రెండు తేదీలు కలుపుకుని ఉన్నవారు మాత్రమే అర్హులని, దీనికోసం రైతు అవసరమైన పత్రాలతో జిరాక్సు కాపీలను అలాగే రైతు ఆధార్ కార్డు, భూమి పట్టా పాస్‌బుక్ నామినీ ఆధార్, రైతు బీమా, ఎన్‌రోల్‌మెంట్ ఫారాలను సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయనికి వెళ్లి ఏఈఓను సంప్రదించాలని ఎమ్మెల్యే సునీతారెడ్డి సూచించారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

# వైభవంగా శ్రీసంతోషిమాత అమ్మవారి పుట్టిన రోజు వేడుకలు

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 10,ప్రభాతవార్త :** జిల్లా కేంద్రం లోని పటేల్‌పూరా వీధిలోగల శ్రీసంతోషిమాత దేవాలయంలో శనివారం రాత్రి అమ్మవారి పుట్టినరోజు వేడుకలను అంగ రంగ వైభవంగా నిర్వహించారు. అమ్మ వారి పుట్టిన రోజు సందర్భంగా ఉదయం అభిషేకం, పుష్పార్చన, నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి పుష్పాలతో అలంకరించి డోలోత్సవం నిర్వహించారు. అనంతరం దాతలకు సేవకులకు రుత్వికులకు సన్మానం చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు, అల్పాహారం అందజేశారు.కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్లు, ధర్మకర్తలు, శ్రీసంతోషిమాత సేవా సమితి సభ్యులు, సంతోషి మాత మాతృ మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.





దుర్గామాత దర్శనానికి బారులుతీరిన భక్తులు(ఇన్‌సెట్‌లో వనదుర్గామాత)

## దుర్గమ్మ తల్లీ చల్లగా చూడు....

**పాపన్నపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త :** పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని మాతను ఆదివారం పెద్దఎత్తున భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. పలు ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు మంజీరానదిలో పుణ్యస్నానాలు చేసి దుర్గామాతను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పలువురు భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం, కుంకుమార్చనలు, తలనీలాలు, బోనాలు, సమర్పించి మొక్కుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏడుపాయల సిబ్బంది రవి కుమార్, సూర్య శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, ప్రతాపరెడ్డి, నర్సింలు, శ్యాం, వరుణాచారి, భత్తిని రాజు, యాదగిరి, తదితరులు ఏర్పాటు చేశారు, వేద పండితులు శంకర శర్మ, పార్థివ శర్మ, మురళీధర్, రాజశేఖర్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించగా పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తగిన బందోబస్తు చర్యలు చేపట్టారు.

## గజ్వేల్ మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**గజ్వేల్, ఆగస్టు 10, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అహ్మదీపూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్యసేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటెండెన్స్, రిజిస్ట్రర్, ఓపి రిజిస్టర్, ఫార్మా కౌంట్, మెడికల్ ఆఫీసర్ కౌంట్ మ్యాచ్ కావడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని మెడికల్ ఆఫీసర్‌కు తెలిపారు. సిజనల్ వ్యాధులకు సంబంధి ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం గజ్వేల్ పట్టణంలోని తెలంగాణ అల్పసంఖ్యాకుల బాలుర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాత్రివేళలో భోజన ప్రక్రియను పరిశీలిస్తూ కామన్ డైట్ మెనూ తప్పనిసరిగ్గా పాటించాలని సిబ్బందికి తెలిపారు.నాణ్యమైన ఆహారపదార్థాలను వాడుతూ రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని, వంటగది పరిసర ప్రాంతాలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడుతూ.. చదువుతోపాటు ఆటలు బాగా ఆడాలని వ్యాయామం చేయాలని పోషకాహార పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని డైట్ మెనూలో భాగంగా మిల్లెట్స్ ఫుడ్ తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. గురుకులంలో ఎలాంటి సమస్యలున్న ప్రాధాన్యత ప్రకారం తప్పనిసరిగా పరిష్కరిస్తామని బాగా చదువుకోవాలని భవిష్యత్‌లో ఉన్నత శిఖిరాలు చేరాలని వారన్నారు

## మల్లన్న దేవాలయానికి తరలివచ్చిన భక్త జనం

**కొమురవెల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త:** శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయానికి శ్రావణ మాసం ఆదివారం సందర్భంగా భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు తగు ఏర్పాట్లు చేశారు. భక్తులు స్వామివారికి అభిషేకాలు, నిత్య కళ్యాణం, పట్నాలు, బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అక్క ఎల్లమ్మకు బోనాలు సమర్పించి పట్నాలు వేసి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఏఈఓ బుద్ధి శ్రీనివాస్, అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, సూపరింటెండెంట్లు సురేందర్, శ్రీరాములు, ఆలయ సిబ్బంది,అర్చకులు, ఒగ్గు పూజారులు పాల్గొన్నారు.

## వీరశైవ లింగాయత్ ఆత్మీయ సమ్మేళనం



వీర శైవ లింగయత్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న నాయకులు

**సదాశివపేట, ఆగస్టు 10(ప్రభాతవార్త):**ఆదివారం వీరశైవలింగాయత్‌లు శ్రీకృష్ణానగర్ కాలనీలో ఘనంగా జరుపుకున్నారు. లింగాయత్‌లు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏర్పాటుచేసుకున్నారు. అధ్యక్షులుగా నందిగారి సంతోష్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా సురేందర్, ఉపాధ్యక్షుడిగా, మధు, కోశాధికారిగా నర్సింహులు, ప్రచార కార్యదర్శిగా కళ్యాణ్ రాజులను ఏకగ్రీవగా ఏనుకున్నారు. కార్యక్రమానికి శ్రీవీరశైవ లింగయత్ రాష్ట్ర నాయకులు శివరాజ్‌పాటిల్, సంగారెడ్డి జిల్లా నాయకులు అంమిశెట్టి జయప్రకాశ్, సదాశివపేట అధ్యక్షుడు జి.రాజు, కోశాధికారి రచన్న, విజయ్, రవి పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన తునికి శ్రీనల్ల పోచమ్మ ఆలయం

**కౌడిపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త:** తునికి శ్రీనల్లపోచమ్మ ఆలయం ఆది వారం భక్తులతో కిటకిటలాడింది. ఆలయ ఇన్‌చార్జి ఈవో రంగరావు ఆధ్వ ర్యంలో పూజారి శివప్ప వేదమంత్రాల నడుమ అమ్మవారికి పంచామృత అభిషేకాలు, కుంకుమార్చన పూజలు నిర్వహించిన తర్వాత భక్తులకు దర్శ నం కల్పించారు. శివసత్తుల శిగాలు, డప్పుచప్పుల మధ్య అమ్మవారికి బోనాలను ఊరేగింపుగా తీసుకొచ్చి ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసిన తర్వాత అమ్మవారి ఎదుట బోనం నైవేద్యాలను పెట్టి, తీర్థ ప్రసాదాలను స్వీకరించి, ఆశీర్వాచనం పొందారు. కొంత మంది భక్తులు నల్ల పోచమ్మ తల్లికి ఒడిబియ్యం సమర్పించి, జంతు బలిఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయం సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయం జూనియర ఆసిస్టెంట్ వెంకట్‌రెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# డెంగ్యూతో బాలిక మృతి

**జోగిపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త:** జోగిపేటకు చెందిన ఓ బాలిక డెంగ్యూ వ్యాధితో ఆదివారం మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. జోగిపేటకు చెందిన సిడిఆర్ యువసేన నాయకుడు కుమ్మరి భాస్కర్ కూతురు యశస్విని(12) ఆరురోజుల క్రితం అనారోగ్యానికి గురికాగా జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ మూడు రోజులపాటు చికిత్స అందించిన అనంతరం మెరుగైన చికిత్సకోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ రెండురోజులు చికిత్సచేసిన అనంతరం హైదరాబాదుకు తరలించారు. హైదరాబాదులో చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం బాలిక మృతి చెందిందని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. బాలిక మృతితో ఆ కుటుంబంలో విషాధచాయలు అలుముకున్నాయి.

# కౌడిపల్లిలో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన

- * జ్వర సర్వే పగడ్బంధీగా చేయాలి
- * సిహెచ్‌సి భవన నిర్మాణం పనులు వేగవంతంగా జరగాలి
- * గురుకుల పాఠశాలను తనిఖీ నాణ్యమైన మెనూ అందించండి
- * మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందుల నిల్వ రికార్డలను పరిశీలించితున్న జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

**కౌడిపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ సంక్షేమ కార్యాలయాలను ఆదివారం మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మీకంగా తనిఖీలు నిర్వహించి, సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, వైద్యులు, రికార్డులను, హాజర్ పట్టిక, ఓపి రిజిస్టర్, ఏఎన్‌సీ, ఇన్‌పేషెంట్, మందుల స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించినారు. అలాగే నిర్మాణ దశలో ఉన్న కమ్యూనిటీ ఆరోగ్య కేంద్ర భవనాన్ని పరిశీలించి, నాణ్యత ప్రమాణాలతో సెప్టెంబర్ నాటికి పనులు పూర్తిచేయాలని ఇఇ టిజిఎంఐడిఎస్‌ని ఆదేశించారు. అనంతరం కౌడిపల్లి గ్రామంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీచేసి, వంట గది, నిల్వగది నిర్వహణ, శుభ్రత మొదలైనవాటిని తనిఖీ చేశారు. నాణ్యమైన మెనూ అందించడంతో పాటు గుణాత్మక విద్య బోధించాలని కలెక్టర్ సిబ్బందికి మౌఖీక ఆదేశాలను జారీచేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా జ్వర సర్వేను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇటీవల వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు సంభవవిస్తున్నాయని, ప్రజలు తక్షణమే డాక్టర్‌ను సంప్రదించి చికిత్స చేయించుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యేకించి 3రోజులకు మించి జ్వరం ఉన్నట్లయితే నిర్లక్ష్యం చేయకుండా దగ్గర్లో ఉన్న ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్నికి వచ్చి డాక్టర్‌తో చికిత్సలు చేయించుకోవాలని ఆయన తెలిపారు. సీజనల్ వ్యాధులతో పాటు అన్ని రకాల జబ్బులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా అవసరమైన మందులు సిద్దంగా ఉన్నాయని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు ఎప్పటికప్పుడు జ్వర పీడితులను గమనిస్తూ ఉండాలని, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తల ద్వారా ఎప్పటికప్పుడు గ్రామాల నుండి సమాచారాన్ని సేకరించి వైద్యం అందించే విధంగా సిబ్బంది సిద్దంగా ఉండాలన్నారు.అలాగే రోగులకు మందులతోపాటు, ఇతర పరీక్షలను చేయడానికి సిద్దంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఈయన తోపాటు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదు

- ◆ అక్బర్‌పేట-భూంపల్లి పిహెచ్‌సి తనిఖీ
- ◆ విధులకు గైర్హాజరైన సిబ్బందిపై ఆగ్రహం
- ◆ వైద్యసిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలి
- ◆ సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రికార్డులను పరిశీలిస్తున్న సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

**దుబ్బాక, ఆగస్టు, 10 ప్రభాతవార్త :**
అక్బర్‌పేట భూంపల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించారు. పిహెచ్‌సి పీల్డ్ నర్సు, ఆయమ్మ, నైట్ వాచ్‌మెన్ తప్ప మిగతా సిబ్బంది, గైర్హాజరు వారిపైన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇద్దరు మాత్రమే సెలవు మంజూరు అయినట్లు అటెండెన్స్ రిజిస్టర్ లీవ్ లెటర్ లు ఉన్నాయని మిగతా స్టాఫ్ గైర్హాజరైన వారిపై యాక్షన్ తీసుకోవాల్సిందిగా కంప్లైంట్ రాసి జిల్లా వైద్యధికారికి ఫోన్ ద్వారా సమాచారం తెలిపారు. ఓపి రిజిస్టర్ పరిశీలించగా శనివారం ఒక్క పేషెంట్ పేరు నమోదు కాలేనందుకు అసహనం వ్యక్తం చేశారు. రోజు ఎంత మంది పేషంట్‌లు వస్తారు ? ఎలాంటి కేసులు వస్తాయని ఆరా తీశారు. ఫార్మా రిజిస్టర్ వెరిఫై చేస్తూ మెడికల్ ఆఫీసర్ కౌంట్, ఫార్మా కౌంట్, ఓ పి కౌంట్ తప్పనిసరిగా మ్యాచ్ కావాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది 24/7 అందుబాటులో ఉండాలని, విధుల్లో నిరక్ష ్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం దుబ్బాక మండలంలోని హబ్సిపూర్ గ్రామ పరిధిలో గల మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బిసి బాలుర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కామన్ డైట్ మెనూ తప్పని సరిగా పాటించాలని తెలిపారు. భోజనాన్ని పరీక్షి ంచారు. నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని పిల్లలకు అందించాలి తెలిపారు. గురుకుల హస్టల్ లో మరుగుదొడ్లుకు కావలసిన ఏర్పాట్లు వెంటనే చేస్తామని తెలిపారు. మిగతా మౌలిక వసతులు ప్రాధాన్యత ప్రకారం అందిస్తామని తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్నివర్గాల్లోనూ అసంతృప్తి

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటివరకు అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తి తోనే ఉన్నారని...మళ్లీ కెసిఆర్ రావాలి...కావాలని ప్రజలు కోరుకుంటున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని 20వ వార్డులో పార్టీ కార్యాలయాన్ని ఆయన ఆది వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్‌లో చేరిన మహ్మమద్ ఇంతి యాజ్, అజిమొద్దీన్, రెహాన్, ఆరిఫ్, మోహిన్, సల్మాన్, నవాజ్, ఖాజాపా, రహీంలకు గులాబీ కం డువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కెసిఆర్ నాయక త్వంలో అన్నివర్గాలకు న్యాయం జరిగిందని ప్రజల గుండెల్లో నిలిచేది గులాబీ జెండానేనని తెలిపారు. ప్రతి వార్డులో కార్యాలయాలను ప్రారంభించి ప్రజ లకు అందుబాటులో ఉంటామన్నారు. కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**అమర్‌నాథ్ అన్నదాన సేవా సమితి సభ్యులను సన్మానం**

అమర్‌నాథ్ అన్నదాన సేవా సమితి సభ్యులు సిద్దిపేట పేరును దక్షిణ భారత దేశంలో హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం అమర్‌నాథ్ అన్నదాన సేవ సమితి సభ్యులను మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్‌తో కలిసి పూల మాలలు, శాలువాలతో ఘన సత్కారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని..అన్నదానం ఓ మనిషికి ప్రాణదానం అన్నారు. చిత్తశుద్దితో ఏ పనిచేసినా విజయం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో అమర్‌నాథ్ అన్న దాన సేవసమితి ప్రతినిధులు చీకోటి మధుసూదన్, పూజల చిన్న, కాచం కాశీనాథ్, మాంకాల నవీన్ కుమార్, శరభయ్య, నందిని శ్రీనివాస్, ఉప్పల భూపతి, భాస్కర్, బిఆర్ఎస్‌నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని హరిప్రియ నగర్‌లో శ్రీ అభయ అంజనేయ స్వామి దేవాలయ 12వ వార్షికోత్సవ ఉత్సవంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



అమర్‌నాథ్ అన్నదాన సేవ సమితి ప్రతినిధులను సత్కారిస్తున్న హరీష్‌రావు

# కాంగ్రెస్ పార్టీకి చక్రధర్‌గౌడ్ రాజీనామా

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 10,ప్రభాతవార్త :**
రౌడీ మూకలకు... చిల్లర రాజకీయాలకు పాల్పడే నాయకులకు భయపడే గడ్డకాదు సిద్దిపేట... పోరాటాల అడ్డా సిద్దిపేట అని గాదగోని చక్రధర్‌గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హన్మంతరావు ఆగడాలను భరించలేక కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. మైనంపల్లి హన్మంతరావు సిద్దిపేటకు ఎలాంటి రాజకీయ సంబంధం లేకున్నా ఇక్కడికి వచ్చి పార్టీలో గ్రూపు తగాదాలు సృష్టిస్తూ పార్టీకి తీరని నష్టం చేస్తున్నారని మండిపడ్డారు.హన్మంతరావు సిద్దిపేటలో ఆడుతున్న రాజకీయ చదరంగంలో నిలదొక్కుకోలేకే పార్టీకి రాజీనామా చేయడం జరిగిందన్నారు. హన్మంతరావుకు సిద్దిపేటలో ఏం పని అని ఆయన రాక ముందు పార్టీ శ్రేణులు కుటుంబంలా కలిసి మెలిసి ఉన్నారని ఆయన వచ్చిన తర్వాతే గ్రూపులు మొదలైనట్లు తెలిపారు. హన్మంతరావు ఆగడాలను అరికట్టకపోతే మెదక్ ఉమ్మడి జిల్లాలో పార్టీకి తీరని నష్టం జరుగుతుందన్నారు. సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి పార్టీని పటిష్టం చేయాల్సింది పోయి దండుపాళంలాగా దళాన్ని ఏర్పాటు చేసుకొని దోచుకుతింటున్నారని ఆరోపించారు. ఇన్‌చార్జిని మార్చితేనే నియోజకవర్గంలో పార్టీ బతికి బట్టకడుతుందన్నారు. బిసి రిజర్వేషన్ల పేరిట కాంగ్రెస్ నాటకం ఆడుతుందితప్ప ఒరగబెట్టేదేమిలేదన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న తనను తల్లి పేరు పెట్టి అసభ్యంగా తిట్టడం కలిచివేసిందన్నారు. తాను ఏ పార్టీలోకి వెళ్లనని స్వతంత్రగా ఉంటూ సిద్దిపేట ప్రజలకు అందుబాటు ఉండి సేవ చేస్తానని తెలిపారు. పార్టీలో తను ఉన్నంత కాలం ఆదరించిన సిఎం రేవంత్‌రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో పార్టీ నాయకులు మహమ్మద్ అశ్వక్, తిరుపతి, శ్రీకాంత్, పర్శరాములు, నవీన్, శివ పాల్గొన్నారు.



రాజీనామా పత్రాన్ని చూపుతున్న కాంగ్రెస్ నాయకులు

## రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి : ఎవో

**చిలిపిచెడ్, ఆగస్ట్ 10(ప్రభాతవార్త) :** కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లు కలిగిన రైతులు ఆగస్టు 13వ తేదీ వరకు రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలని చిలిపిచెడ్ మండల వ్యవసాయాధికారి రాజశేఖర్‌గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 5వ తేదీ వరకు పట్టా పాసు బుక్ కలిగిన రైతులు దరఖాస్తులకు అర్హులని తెలిపారు. చిలిపిచెడ్ రైతువేదికల్లో 2025 సంవత్సరానికిగాను రైతుబీమా నమోదు కార్యక్రమాన్ని ఏఈవోలు చేపట్టారని చెప్పారు. ఇంతకుముందు పట్టా పాస్ బుక్‌లు కలిగి దరఖాస్తు చేసుకున్న రైతులు ఇలాంటి దరఖాస్తు చేసుకోవలసిన అవసరం లేదన్నారు. రైతు బీమాకు 18 నుండి 59 సంవత్సరాలలోపు వయస్సు గల పట్టాదారు గల రైతులు అర్హులని పేర్కొన్నారు.

## 13వ తేదీలోగా రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి

**జోగిపేట,ఆగస్టు 10, ప్రభాతవార్త:** ఈ నెల 13వ తేదీలోపు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి శ్రీహరి ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 59 ఏళ్లలోపు ఉన్న రైతులు మండల వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. జూన్ 5 నాటికి భూభారతి పోర్టల్‌లో డిజిటల్ సైన్‌చేసిఉన్న నూతన పట్టాదారు లందరూ అర్హులన్నారు. దరఖాస్తుతోపాటు ఆధార్‌కార్డు, పట్టా పాస్‌బుక్,నామినీ ఆధార్‌కార్డు జిరాక్సులను జతచేసి వ్యవసాయ విస్తరణ అధికారులకుఅందచేయాలని, ఒరిజినల్ సర్టిఫికేట్లు తీసుకురావాలన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

**కొల్చారం, ఆగస్టు 10((ప్రభాతవార్త):** మండల పరిధిలోని అంసాన్‌పల్లి గ్రామానికి చెందిన గొలుపుల మహేష్ ఆరు నెలల క్రితం పోతంశెట్టిపల్లి పెట్రోల్ పంపు దగ్గర జరిగిన విద్యుత్ ప్రమాదంలో గాయపడి ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందడం జరిగింది. ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి సిఎంఆర్‌ఎఫ్ ద్వారా రూ. 60 వేల చెక్కును కొల్చారం మండలం రంగంపేట గ్రామంలో లబ్ధిదారునికి అందించడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేశంగౌడ్, రంగంపేట మాజీసర్పంచ్ బండి సుజాతరమేష్, మాజీ సర్పంచ్ పట్లూరి రాంరెడ్డి, శివప్పగారి మాధవి శ్రీశైలం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాందాపూర్ జనార్ధన్ రెడ్డి, అంజగౌడ్. అంసన్‌పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బొగ్గుల నర్సింలు, రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గోండ కృష్ణ, సీనియర్ నాయకులు వెంకట్‌గౌడ్, గోపిగారి రమేష్, మాజీ విద్యా కమిటీ చైర్మన్ కొమ్ముల రవీందర్‌గౌడ్, సత్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బాధితుడికి రూ.2 లక్షల ఎల్‌ఓసి అందజేత

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 10,ప్రభాతవార్త :** పేదల ఆరోగ్యానికి సిఎం సహాయ నిధి ఆర్థిక భరోసా ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ అన్నారు. బాధితుడు అడెపు సాయిచరణ్‌కు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ఇన్‌చార్జి మంత్రి వివేక్‌వెంకటస్వామి సహాయంతో సిఎం సహాయనిధి నుంచి రూ. 2 లక్షల ఎల్‌ఓసి మంజూరు చేయించి ఆదివారం క్యాంపు కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుందన్నారు. ఎల్‌ఓసి మంజూరు చేయించిన లబ్దిదారుడు హరికృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.

## నామకరణోత్సవంలో పాల్గొన్న ఆవుల రాజిరెడ్డి

**కొల్చారం, ఆగస్టు 10 (ప్రభాతవార్త):** కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ శివప్పగారి మాధవి శ్రీశైలం సోదరుడు నికిత రాజశేఖర్ దంపతుల కుమారుడు త్రిశూల్ నామకరణ మహోత్సవ కార్యక్రమాన్ని రంగంపేట గ్రామంలోని శ్రీఅంబిక రంగనాయక మినీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి నామకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశంగౌడ్, రంగపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు గోండ కృష్ణ, నాయకులు బండి రమేష్, కొమ్ముల రవీందర్ గౌడ్, వెంకట్ గౌడ్, కంచర్లనాగరాజు, జనార్ధన్‌రెడ్డి, అంజాగౌడ్, దుర్గేష్‌గౌడ్, తదితరులు వున్నారు.అదేవిధంగా కొల్చారం మండల పరిధిలోని చిన్న ఘనపూర్ గ్రామ మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి వడ్ల లక్ష్మీపతి, గ్రామ అధ్యక్షులు అశోక్‌లను స్వగృహానికి వెళ్లి ఆదివారం పరామర్శించారు.

## ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు



మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డికి రాఖీలు కడుతున్న చిన్నారులు


**కల్హేర్, ఆగస్టు 10, ప్రభాతవార్త :** కల్హేర్ మండలం ఖానాపూర్(కె) స్వగ్రాములో రాఖీపూర్ణిమ సందర్భంగా చిన్నారులు నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డికి ఇంటిదగ్గర వారికి రాఖీని కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బాలరాజు, అటెండర్ సాయిలు, బ్రహ్మం, వెంకట్ తదితరులు ఉన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**కొల్చారం, ఆగస్టు 10(ప్రభాతవార్త):** మండలంలోని వరిగుంతం గ్రామానికి చెందిన మాజీ పీఏసీఎస్ చైర్మన్ గుడాల నర్సింలు కుమార్తె భవాని మధు వివాహం కౌడిపల్లి లక్ష్మీ నరసింహా గార్డెన్‌లో ఘనంగా జరిగింది. ఆదివారం వివాహానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి హాజరై నవ దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సంతోష్ మేఘమాల,పార్టీ మండల అధ్యక్షులు గౌరీశంకర్, నాయకులు నరేందర్‌రెడ్డి, యాదయ్య, సిద్ధిరాములు, లక్ష్మయ్య, శ్రీధర్‌గౌడ్, వడ్ల శ్రీను, శంకరయ్య, బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## రైసు మిల్లులో చోరీ

**కొల్చారం, ఆగస్టు 10 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని రంగంపేట గ్రామంలో అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. ఎస్ఐ మహమ్మద్ మోహినుద్దీన్ కథనం ప్రకారం... రంగంపేట గ్రామంలోని తిరుమల రైస్ మిల్లులో అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు గేటు తాళం పగలగొట్టి ఆఫీస్ రూమ్‌లోకి చొరబడి బీరువాలో ఉన్న నగదు నాలుగు లక్షల రూపాయలు అపహరించినట్టు ఆయన పేర్కొన్నారు. ఆదివారం తెల్లవారుజామున ఫిర్యాదు వచ్చిందని తెలిపారు. సంఘటన స్థలాన్ని మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్‌రెడ్డి పరిశీలించి క్లూస్ టీం ద్వారా ఆధారాలు సేకరించినట్లు తెలిపారు. రైస్ మిల్ యజమాని ముప్పిడి కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ మహమ్మద్ మోహినుద్దీన్ తెలిపారు.



వివరాలు తెలుసుకుంటున్న పోలీసులు

# జూ పార్కులో అంతర్జాతీయ సింహాల దినోత్సవం



జూ పార్కులోని సింహం

**చార్మినార్, ఆగస్టు 10, ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివా రులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కులో ఆదివారం అంతర్జాతీయ సింహాల దినోత్స వం జరిగింది. ఈ సందర్భంగా వి ద్యార్థులకు సంహాలపై పలు రకాల పో టీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ (వెటర్నరీ) డాక్టర్.పి.శ్రీనివాస్, జూపార్కు అసిస్టెంట్ క్యూరేటర్ (మూడు) లక్ష్మణ్, డిప్యూటీ రేంజ్ అధికారి ఎం.మాధవి లత, పిఆర్‌ఓ హనీఫ్, యాని మల్ కీఫర్ యండి అయూబ్ కౌసర్‌తో పాటు వందలాది మంది పాటశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రముఖ గాయకుడు కళ్లేపల్లికి సత్కారం



కళ్లేపల్లి మోహన్‌ను సత్కరిస్తున్న దృశ్యం

**చిక్కడపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త:** తన అద్భుతమైన కంఠంతో అందరి నుంచి ప్రశంసలు అందుకుంటున్న బహుగళ గాయకుడు కళ్ళేపల్లి మోహన్ అని పలువురు వక్తలు అభినందించారు. ఆదివారం అల్లం ఛాయ్ గ్రూప్, రాగా ఆర్ట్స్ అండ్ కల్చరల్స్, శ్రీరామ సాంస్కృతిక సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కళాహృదయులు, ప్రముఖ గాయకుడు కళ్లేపల్లి మోహన్‌కు 'గాన ప్రస్థానానికి యాభై వసంతాలు', ఐదు వేల యూట్యూబ్ అంతర్జాల గీతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆత్మీయ సత్కార కార్యక్రమం నిర్వాహక సంస్థ అధినేత గోర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగింది. ఇదే సభలో 'మోహన' రాగ మహా మూర్తిమంతమాయే' పేరుతో నిర్వహించిన సినీ సంగీత విభావరి అలరించింది. నంది అవార్డుగ్రహీత సురేఖామూర్తి, అఖిల, అనూరాధ, శ్రీదేవి, సుజారమణ, శారద, వసంతలక్ష్మి, గంటి శైలజ, రమాదేవి, నీరజ, రాధామోహన్, గోవింద్, ఆనంద్, పూర్ణిమ, శ్రీకాంత్, భార్గవి, ప్రియ, అపర్ణ, ఊర్మిళ, కృష్ణవేణి, రేఖాసాగర్, రాగరేఖ తదితరులు అద్భుతంగా గానం చేశారు. వీరిని తాళ్ళపాక పద సాహిత్య విశ్లేషకులు వెంకట్ గరికపాటి, కిన్నెర ఆర్ట్ థియేటర్స్ స్థాపక కార్యదర్శి మద్దాళి రఘురామ్, ప్రముఖ గాయకుడు వైఎస్.రామకృష్ణ, నూకల ప్రభాకర్, ఎన్.లలిత తదితరులు సత్కరించారు.

# సిఎం స్వయంగా రంగంలోకి

## ముంపు ప్రాంతాల్లో రేవంత్ రెడ్డి ఆకస్మిక పర్యటన

- 7వ తరగతి విద్యార్థిని ఆప్యాయంగా దగ్గరకు తీసుకున్న రేవంత్
- భుజంపై చేయి వేసి కాలనీలో కలియతిరిగిన సిఎం
- బాలుడి ద్వారా స్థానిక సమస్యలపై ఆరా
- వరద నీరు ఇంట్లోకి రావడంతో
- పుస్తకాలు మొత్తం తడిసిపోయాయని విద్యార్థి ఆవేదన
- తక్షణ పరిష్కారం కోసం అధికారులకు సిఎం ఆదేశం
- ఎంత వర్షమొచ్చినా సేఫ్‌గా ఉండేలా రక్షణ చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం



స్వయంగా సిఎం తమ కాలనీకి రావడంతో సంభ్రమాశ్చర్యం వ్యక్తం చేస్తున్న ఓ మహిళ

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** గత కొన్ని రోజులుగా హైదరాబాద్ నగరంలో కురుస్తున్న భారీ వర్షాలతో ప్రభుత్వం అప్రమత్తమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. వరద ప్రభావిత ప్రాంతాలైన అమీర్ పేట్ బుద్ధ నగర్, మైత్రి వనం, బాల్కంపేట ఏరియాలలో ఆదివారం ఆకస్మి కం గా పర్యటించారు. బుద్ధనగర్‌లో డ్రైనేజీ సిస్టంను పరిశీ లించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈసందర్భంగా 7వ తరగతి చదువుతున్న బాలుడు జశ్వంత్ సీఎం రేవంత్ రెడ్డికి స్థానికంగా ఎదుర్కొం టున్న సమస్యలను వివరించాడు. జశ్వంత్ భుజంపై చేతులు వేసి కాలనీలో కాలినడకన తిరిగారు. స్థానిక సమస్యలను బాలుడి నుంచి అడిగి తెలుసుకున్నారు. వరద నీరు ఇంట్లోకి రావడంతో తన పుస్తకాలు మొత్తం తడిసిపోయాయని బాలుడు సిఎం దృష్టికి తీసుకెళ్లాడు. ఆ ఏరియాలో వరద నీరు వచ్చే ప్రాంతంలో గేట్ లాంటివి ఏర్పాటు చేయడంపై ఆలోచించాలని అధికారులకు సిఎం సూచించారు. కొన్నిచోట్ల డ్రైనేజీ పైప్ లైన్ కంటే కిందకు ఇండ్లు ఉన్నాయని ఈ సమస్య త్వరగా పరిష్కరించాలని అధికారులకు రేవంత్ రెడ్డి సూచించారు. తమ కాలనీకి వచ్చి స్వయంగా వరద నీటి సమస్య, ముంపు సమస్యలను సిఎం రేవంత్ రెడ్డి ఆరా తీయడంపై ఆ ప్రాంత



పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడుతున్న సిఎం రేవంత్‌రెడ్డి

వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**సీఎంతో మాట్లాడానంటే కాలనీవాళ్లు నమ్మలేదు...**

సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి తమ కాలనీ సమస్యలు తెలిపిన బాలుడు జశ్వంత్ తన అనుభవాలు మీడియాతో



ఏడవ తరగతి విద్యార్థి జశ్వంత్ భుజంపై చెయ్యి వేసి కాలనీలో తిరుగుతున్న సిఎం

పంచుకున్నాడు. తాను సిఎంతో మాట్లాడి తమ సమస్యలు చెప్పానంటే మొదట ఇది చూడని వాళ్లు ఎవరూ నమ్మలేదన్నాడు. ఆతర్వాత ఫోటోలు, వీడియోలు వైరల్ కావడంతో అందరూ నమ్మారన్నారు. అయితే సిఎం రేవంత్ రెడ్డితో తాను మాట్లాడతానని, మా సమస్యలు ఆయనకు చెప్పగలుగుతానని అస్సలు ఊహించలేదన్నాడు. తన పేరు, తాను చదువుతున్న క్లాస్ వివరాలు తనను సిఎం అడిగారని చెప్పాడు. తరువాత మా కాలనీ సమస్యలు అడిగితే.. వర్షాల సమయంలో ఇబ్బంది ఎక్కువగా ఉందని, ఇండ్లలోకి వరద నీరు వస్తుందని చెప్పినట్లు జశ్వంత్ వివరించాడు. అధికారులకు చెప్పి అన్ని సమస్యలు పరిష్కరిస్తామని, భవిష్యత్తులో ఆ కాలనీలకు వరద ముప్పు లేకుండా చూస్తామని సిఎం తనతో చెప్పారని బాలుడు పేర్కొన్నాడు. సిఎంతో మాట్లాడటం ఊహించలేదని, కొత్త అనుభవంలా ఉందన్నాడు.

# కలిసికట్టుగా కదలండి

- 24 గంటలూ నేను అందుబాటులో ఉంటా
- వర్షాకాలం సమస్యలు ఎక్కడా ఉత్పన్నం కాకూడదు
- నాలాలపై వ్యర్థాలు వేస్తే సహించకండి
- జిహెచ్‌ఎంసి అధికారులకు మంత్రి పొన్నం ఆదేశం



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** వర్షాకాలం పూర్తి అయ్యే వరకూ నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా అన్ని విభాగాలు సమన్వయంతో వ్యవహరించాలని జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. ఈమేరకు ఆదివారం జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో వర్షా కాలంలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా తీసుకుంటున్న జాగ్రత్త చర్యలు, సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ్మ తో కలిసి జిహెచ్‌ఎంసి, హైడ్రా, జలమండలి, ట్రాఫిక్, విద్యుత్, ఇరిగేషన్ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ వర్షకాలంలో అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సెలవులు రద్దు చేయాలన్నారు. సంక్షోభ, సంక్లిష్ట పరిస్థితులు ఎదురైనప్పుడు సమర్థత చూపుతూ వాటిని పరిష్కరించేందుకు ఉమ్మడిగా, కలసికట్టుగా కదలాలన్నారు.

వర్షాకాలం పూర్తి అయ్యే వరకూ తాను 24గంటలు అందుబాటులో ఉంటానని ప్రభుత్వ పరంగా ఏమైనా జోక్యం అవసరం ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే స్పందిస్తానన్నారు. వ్యర్థాలను లేక్‌లు, చెరువులు, నాలాలలో వేసే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులకు సూచించారు. అలాగే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని మంత్రి జిహెచ్‌ఎంసి అధికారులకు సూచించారు. అలాగే నగరంలో వాటర్ మేనేజ్మెంట్ కు జిహెచ్‌ఎంసి, హైడ్రా, జలమండలి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ప్రతి వర్షపు బొట్టును ఒడిసి పట్టి భూమిలోకి ఇంకేలా చూడాల్సిన బాధ్యత అధికారుల పైనే కాకుండా, ప్రజల పైనా ఉందన్నారు. వర్షాల వల్ల నగర ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూసేందుకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని ఆ దిశగా ముఖ్యమంత్రి ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారన్నారు. ప్రభుత్వ ముందుచూపుతోనే వర్షాలకు ప్రాణ ఆస్తి నష్టం వాటిల్లలేదన్నారు. ప్రజలకు ఇబ్బంది వస్తే తమ దగ్గర ఉన్న ఏ వ్యవస్థ కైనా తమ సమస్యలను చెబితే వాటిని పరిష్కరించే ప్రయత్నం చేస్తామన్నారు.

నగరంలోని కొన్ని ప్రాంతాల్లో స్వల్ప సమయంలో అధిక వర్షాల వల్ల వరద ఓవర్ ఫ్లో అవుతుందని, ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. దశాబ్దాలుగా ఉన్న ట్రాఫిక్ జామ్ సమస్యలతో పాటూ...వరద ముంపుకు శాశ్వత పరిష్కారం కోసం మాస్టర్ ప్లాన్ ను రూపొందిస్తుందని అన్నారు. సమావేశంలో హైడ్రా కమిషనర్ ఎ వి రంగనాథ్, ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్,జోనల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.



# 15 అంతస్తుల పార్కింగ్ కాంప్లెక్స్

- దేశంలోనే అత్యాధునిక ఆటోమేటెడ్ ప్రాజెక్ట్
- 10అంతస్తుల్లో వాహనాలు నిలిపే అవకాశం
- ఆకర్షణీయమైన సినిమా థియేటర్లు
- నాంపల్లిలో 15అంతస్తుల నిర్మాణం
- మెరుగులు దిద్దుకుంటున్న మల్టీలెవల్ మాల్
- పార్కింగ్ కష్టాలకు త్వరలో తెర
- అనుమతులు రావడమే ఆలస్యం
- పనులు పరిశీలించిన హెచ్‌ఎంఆర్‌ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో పార్కింగ్ కష్టాలను తీర్చే దిశగా ఒక అద్భుతమైన ప్రాజెక్టుకు తుది మెరుగులు దిద్దుతోంది హైదరాబాద్ మెట్రో రైల్. ప్రపంచంలోనే అరుదుగా ఉండే పూర్తిస్థాయి ఆటోమేటెడ్ బహుళ అంతస్తుల పార్కింగ్ వ్యవస్థను హైదరాబాద్ నడిబొడ్డున నాంపల్లిలో నిర్మిస్తోంది. ఈమేరకు ఆదివారం హైదరాబాద్ మెట్రో రైల్ ఎండి ఎన్వీఎస్‌ఈ ప్రాజెక్టును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖల నుండి తుది అనుమతులు లభించిన వెంటనే త్వరలోనే ఇది ప్రజలకు అందుబాటులోకి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. సిఎంరేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్టును ప్రపంచ శ్రేణి ప్రాజెక్టుగా అమలులోకి తేవాలని చేసిన ఆదేశాల మేరకు, ఈ ప్రాజెక్టును అత్యంత ఆకర్షణీయంగా రూపొందిస్తున్నామని తెలిపారు.


ఇది జర్మనీకి చెందిన అత్యాధునిక పాలిస్ సాంకేతికతతో పూర్తి ఆటోమేటెడ్ పజిల్ పార్కింగ్ సిస్టమ్ గా నిర్మించబడిందన్నారు. ఇది ప్రపంచంలోనే అత్యంత ఆధునికమైన పార్కింగ్ కాంప్లెక్సులలో ఒకటని భారతదేశంలో ఇదే మొట్టమొదటిదని తెలిపారు.

**మొత్తం 15అంతస్తులు..**

15 అంతస్తులు కలిగిన ఈ పార్కింగ్ ప్రాంగణంలో 3 బేస్‌మెంట్లు, 7 పైఅంతస్తులు కలిపి మొత్తం 10 పార్కింగ్ అంతస్తులు ఉంటాయని, వీటితో పాటు 5 వాణిజ్య పరమైన కార్యకలాపాల కోసం కేటాయించినట్టు తెలిపారు. చక్కటి వసతులున్న రెండు సినీథియేటర్లు కూడా ఈ కాంప్లెక్స్ లో ఉన్నాయని, 11వ అంతస్తులో నగర వీక్షణకు ఒక గ్యాలరీ ఉంటుందన్నారు. ఈ మల్టీ పార్కింగ్ అంతస్తులలో మొత్తం 250 కార్లు, 200 ద్విచక్ర వాహనాల పార్కింగ్ చేయవచ్చన్నారు. పూర్తిస్థాయిలో సెన్సార్ల సహాయంతో మానవ ప్రమేయం లేకుండా జరిగే ఈ ఆటోమేటెడ్ పజిల్ పార్కింగ్ విధానం చాలా ఆసక్తికరంగా ఉంటుందని ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. వాహనాలు లోపలికి, బయటకు వచ్చే టెర్మినళ్లు విశాలంగా ఉండి, స్మార్ట్‌గా పని చేస్తాయని తెలిపారు. వృద్ధులు, మహిళలు, వికలాంగులకు అనుకూలంగా ఉండేలా ఫ్లాట్ టెర్మినల్స్ ఉంటాయని, వాహనాలను ఎటువంటి కోణంలో విడిచి పెట్టి వెళ్లినా, 360 డిగ్రీలు తిరిగగలిగే ప్యాలిస్ టేబుల్ స్వయంగా దానిని సరైన విధానంలో పెట్టి పార్కింగ్ చేస్తుందన్నారు. ఈ పార్కింగ్ ప్రక్రియ వినియోగదారుడికి ఒక వినూత్నమైన అనుభవాన్ని ఇస్తుందన్నారు. ప్రవేశద్వారంలో క్యూఆర్ కోడ్ ఉన్న టికెట్ (స్మార్ట్ కార్డ్) సూచనలతో ఇన్/అవుట్ టెర్మినల్‌కు చేరుకున్నవెంటనే, కార్డును స్వైప్ చేస్తే టెర్మినల్ గేట్ తెరుచుకుంటుంది. డ్రైవర్ టర్న్‌టేబుల్ మీద కారును నిలిపివేసి హ్యాండ్ బ్రేక్స్ వేసి, ఇంజిన్ ఆఫ్ చేసి, బయటకు వస్తే సరిపోతుంది.

# కమిషనర్ సారూ.. మీరైనా జూలు విదిలిస్తారా?

- గన్ పహాడ్‌లో అడ్డగోలుగా షెడ్లు
- నిద్రాణంగా టౌన్ ప్లానింగ్
- అనుమతులు లేకుండా నిర్మాణాలు
- అధికారుల ఉదాసీనతే కారణం
- గతంలో ఏసీబీకి చిక్కిన డిప్యూటీ కమిషనర్ రవికుమార్
- ఇన్‌చార్జి కమిషనర్ అయినా స్పందించాలని స్థానికుల విజ్ఞప్తి



గన్ పహాడ్‌లో అనుమలు లేకుండా నిర్మాణమవుతున్న షెడ్లు

**అత్తాపూర్ ఆగస్టు 10, ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో అడ్డగోలుగా షెడ్లు వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఏమాత్రం అనుమతులు లేకుండానే కొందరు అడ్డగోలుగా షెడ్ల నిర్మాణం చేపడుతున్నారు. ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఎవరైనా అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. సర్కిల్ కార్యాలయంలోని టౌన్ ప్లానింగ్ అధికారుల వద్ద అనుమతులు తీసుకోవాల్సి ఉన్నా అవేవి పట్టించుకోకుండా సుమారు 600 గజాలలో షెడ్లను నిర్మిస్తున్నారు. గతంలో ఇక్కడ డిప్యూటీ కమిషనర్‌గా పనిచేసిన రవికుమార్ అక్రమార్కులకు వత్తాసు పలికి అందిన కాడికి ఆయన డబ్బులు దండుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో గత డిప్యూటీ కమిషనర్ రవికుమార్‌ను ఏసీబీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఇన్ చార్జి కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్న సురేందర్ రెడ్డి అడ్డగోలుగా వెలుస్తున్న షెడ్ల భరతం పట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# 48 వేల కళాఖండాల నిలయం

## సాలార్‌జంగ్ మ్యూజియం

### సొగసు చూడతరమా!

### నిత్యం పర్యాటకుల సందడి

**చార్మినార్, ఆగస్టు 10 ప్రభాతవార్త :** అద్భుతమైన కళాఖండాలకు నిలయమైన సాలార్‌జంగ్ మ్యూజియం ప్రపంచంలోనే ఎంతగానో ప్రసిద్ధి గాంచింది మొదటి, రెండవ మూడవ సాలార్‌జంగ్‌లు కలిసి మన దేశంతో పాటు ప్రపంచంలోని వివిధ దేశాలు నుంచి 48 వేల కళాఖండాలను సేకరించారు. కాగా మూడవ సాలార్‌జంగ్ నవాబ్ మీర్ యూసుఫ్ అలీ ఖాన్ ఎక్కువ కళాఖండాలను సేకరించి కీలకమైన పాత్ర పోషించారు. ప్రతీ రోజు మ్యూజియంను తిలకించటానికి వేలాది మంది పర్యాటకులు వస్తుంటారు. అత్భుతమైన కళాఖండాలను తిలకించి సందర్శకులు ఎంతో అనుభూతికి లోనవుతుంటారు. మొదట దివాన్‌దేవిడిలో 1951వ సంవత్సరంలో ఏర్పాటు చేసిన సాలార్‌జంగ్ మ్యూజియంను భారత దేశ ప్రథమ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రారంభించారు. ఆ తర్వాత దివాన్‌దేవిడి నుంచి నయాపూల్ మూసీనది ఒడ్డున సాలార్‌జంగ్ మ్యూజియంను నిర్మించారు. సాలార్జంగ్ మ్యూజియంలోని పదహారు గ్యాలరీలలో పదిహేను వేల పైచిలుక కళాఖండాలు ఉన్నాయి. కాగా ఇండియన్ గ్యాలరీ, యూరోపియన్ గ్యాలరీ, బ్రోంచ్ గ్యాలరీ, యూరోపియన్ ల్యాంప్స్ గ్యాలరీ, చిల్డ్రన్స్ గ్యాలరీ, చిత్రకళా గ్యాలరీ,సౌత్ ఇండియన్ ఆర్ట్ గ్యాలరీ, ఐవరీ గ్యాలరీ, టాయిస్ అండ్ డాల్ గ్యాలరీ, ఆయుధాల గ్యాలరీలో వేలాది అద్భుతమైన కళాఖండాలు ఉన్నాయి. పాలరాతిముసుగు సుందరి రెబెక్కా, డబుల్ స్టెచ్యూ విగ్రహం, మ్యూజికల్ గంటలు కొట్టె గడియారంను పర్యాటకులు ఎంతో ఆసక్తితో తిలకిస్తుంటారు. సాలార్‌జంగ్ మ్యూజియంలో అమూల్యమైన యాభై వేల పుస్తకాలు, లిఖిత ప్రతులు ఉన్నాయి. ప్రతీ రోజు సాలార్‌జంగ్ మ్యూజియం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య పని చేస్తుంది. పెద్దలకు 50 రూపాయలు, 5 నుంచి 17 సంవత్సరాలు వయస్సు లోపు గల వారికి 20 రూపాయలు ప్రవేశ టిక్కెట్ రుసుం ఉంది. శుక్రవారం సాలార్‌జంగ్ మ్యూజియంకు సెలవు. రాష్ట్ర గవర్నర్ సాలార్‌జంగ్ మ్యూజియం బోర్డు చైర్మన్‌గా వ్యవహరిస్తారు. కాగా సాలార్‌జంగ్ మ్యూజియంలో తరచుగా పలు అంశాలపై ప్రత్యేక ఎగ్జిబిషన్లు ఏర్పాట్లు చేస్తుంటారు.

## చెట్ల కొమ్మలు నరికివేత

..ప్రిన్సిపాల్ గాయత్రి

పెద్దేముల్, ఆగస్టు 10, ప్రభాతవార్త: పెద్దేముల్ మండలం గొట్లపల్లి మాడల్ స్కూల్ భవన ప్రాంగణం, చుట్టుపక్కల చెట్లు బాగా దట్టంగా పెరగడం వల్లగొంగళి పురుగులు, తేనేటీగలు, కందిరీగలు, పాములు తరగతి గదుల లోకి రావడం వల్ల విద్యార్థులకు హని కలుగుతోందని ప్రిన్సిపాల్ గాయత్రి తెలిపారు.క్రిమికీటకాల నుంచి విద్యార్థుల భద్రత దృష్ట్యా చెట్ల కొమ్మలు నరికివేయడం జరిగిందని అన్నారు. విద్యార్థుల భద్రత పట్ల అవసరమగు అన్ని రకాల రక్షణచర్యలను ముందస్తుగా తీసుకోవాలని అధికార యంత్రాంగం పదేపదే సూచించడం పట్ల చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. చెట్లపై క్రిమికిటకాలను అధికారులకు చూయించడం జరిగిందని అన్నారు. వారు ఆదేశించిన ప్రకారమే చెట్ల కొమ్మలు నరికివేయడం జరిగిందని ఆమే తెలిపారు.

## ఆడబిడ్డలు ఇళ్లు చేరే.. అన్నదమ్ములు మురిసిపోయే..



**నందిగామ ఆగస్టు10 ప్రభాతవార్త:** ప్రేమ, ఆత్మీయత అనురాగానికి ప్రతీకగా నిలిచిన రాఖీ పర్వదినాన్ని రెండో రోజు ఆదివారం నందిగామ మండలం తాటిగడ్డ తండాలోఘనంగా జరుపుకున్నారు. చిన్న, పెద్ద తారతమ్యభేదం లేకుండా అక్క చెల్లెలు అన్నదమ్ములకు బొట్టు పెట్టి రాఖీలు కట్టి మిఠాయి తినిపించారు. చదువుల నిమిత్తం హాస్టల్ కి వెళ్ళిన అక్క చెల్లెల్లు ఇళ్ళకు చేరి సంతోషంగా పండగ జరుపుకున్నారు. సోదరులు తోబుట్టువుల ఆశీస్సులు తీసుకొని తమకు తోచిన కట్న



కానుకలు అందజేశారు.

## ప్రారంభమైన యజుర్వేద పారాయణ యజ్ఞం

**జిల్లేడు చౌదరిగూడెం, అగస్టు, 10, ప్రభాతవ్తార:** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని ఆర్యసమాజ్ భవనంలో ఆదివారం యజుర్వేద పారాయణ యజ్ఞం ప్రారంభమైంది. శ్రావణమాసంలో మూడు రోజుల పాటు యజ్ఞం కొనసాగనుంది. మొదటి రోజు యజ్ఞంతో ఐదు మంది జంటలు పాల్గొన్నారు. యజ్ఞబ్రాహ్మలు అరవింద్శాస్త్రి, వసుధా శాస్త్రీలు యజ్ఞం కార్యక్రమాలను మంత్రోత్సవాలతో కొనసాగించారు. ఈ కార్యక్రమంలో మచ్చ సుధాకర్రావు, కొనేరు నర్సింగరావు, కొనెరు శ్రీనివాస్,బాలబ్రహ్మాచారి. చిన్నయ్య, బస్వరాజు, శివరాజు, బుగ్గయ్య, అరవింద్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భీమాకు ధరఖాస్తు చేసుకోవాలి

### వ్యవసాయ అధికారి తులసి

**కొడంగల్,అగష్టు 10ప్రభాతవార్త**

రైతు భీమా రైతు కుటుంబానికి ధీమా అంటూ రైతు భీమాకు రైతులు ధరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి జి.తులసి తెలిపారు.ఆదివారం అమె విలేకరులతో మాట్లాడుతూ 2025 జూన్ 05 నాటికి ల్యాండ్ రిజిస్ట్రేషన్ అయినవారు,ఇంతకుముందు భూమి పట్టా పాస్బుక్ ఉండి రైతు భీమా చేసుకోని వారు ఈనెల 13లోపు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఇందుకుముందు రైతు భీమా చేసుకున్న వారు నామినీ మార్పు కోసం కూడా చివరి తేది మంగళవారంతో ముగుస్తుందన్నారు.18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాలోపు ఉన్న రైతులు రైతు భీమాకు ధరఖాస్తు చేసుకునేందుకు అర్హులన్నారు.ఇందుకుగాను పట్టా పాసుబుక్ జిరాక్స్,ఆధార్కార్డ్ జిరాక్స్,నామినీ ఆధార్ కార్డ్ జిరాక్స్,అప్లికేషన్ ఫామ్తో నేరుగా రైతులు వచ్చి ఏఈఓ కార్యాలయంలో ధరఖాస్తు ఫారం సమర్పించాలని తెలిపారు.

## రైతుభీమా పథకానికి ధరఖాస్తు చేసుకోవాలి

**ఘట్కేసర్, ఆగష్టు 10, ప్రభాతవార్త:** పట్టాదారు పాస్బుక్ వచ్చిన రైతులు రైతుభీమా పథకానికి ధరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి లావణ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్కార్డులో 18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల వయస్సు కల్గి ఉండి గత జూన్ 5 వరకు కొత్త పట్టాదారు పుస్తకాలు పొంది రైతుభీమా చేసుకోని రైతులు ఈనెల 13వ తేదీలోగా ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతులు ధరఖాస్తు ఫారంతో పాటు పట్టాదారు పాస్బుక్ జిరాక్స్/తహశీల్దార్ డిజిటల్ సంతకం అయిన డిఎస్ పేపర్, ఆధార్కార్డు జిరాక్స్, నామినీ ఆధార్కార్డులు అందజేయాలన్నారు. రైతుభీమా పథకానికి ఆగష్టు 1966 నుంచి 14 ఆగష్టు 2007 మధ్యలో జన్మించిన రైతులు మాత్రమే అర్హులని ఏఓ లావణ్య పేర్కొన్నారు.



భట్టివిక్రమార్కలకు పాలాభిషేకం చేస్తున్న కార్మికులు

## కార్మికులక వేతనాలు పెంచడంపై హర్షం

ఘట్కేసర్, ఆగష్టు 10, ప్రభాతవార్త: ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు వేతనాలను పెంచడంపై హర్షం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీల నుండి మున్సిపాలిటీలో విలీనమైన కార్మికులకు మున్సిపల్ నిబంధనల ప్రకారం ప్రభుత్వం వేతనాలు పెంచుతున్నట్లు ప్రకటించడంతో కార్మికులు సంబరపడ్డారు. ఘట్కేసర్ మున్సిపల్ ఘణాపూర్లోని వార్డుకార్యాలయం ఆవరణలో ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఫ్లెక్సీకి కార్మికులకు పాలాభిషేకం చేశారు. మున్సిపల్ నియమాల ప్రకారం తమకు వేతనాలు పెంచినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు బచ్చలి ఎల్లయ్య, చిలుగూరి ముత్తయ్య, పురుడు పరుశురాం, శంకర్, వివేక్, దేవేందర్, పన్నాల శారద, ఎల్లమ్మ, పెంటమ్మ, ధనమ్మ, ప్రేమలత పాల్గొన్నారు.

# ఘనంగా తీజ్ పండుగ వేడుకలు



**కడ్తాల్,ఆగస్టు10, ప్రభాతవార్త:**గిరిజనసోదరులు అత్యంత వైభవంగా నిర్వహించిన తీజ్ వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గిరిజన సాంప్రదాయ సాంస్కృతిక ఆనవాయితీగా వస్తున్న తీజ్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. కడ్తాల్ మండలం కొండ్రి గాని బోడు తండా గ్రామంలో తీజ్ బంజారా పండగ ఊరేగింపు ఉత్సవాల్లో ముఖ్య అతిథులుగా హాజరైన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు వంశీ చందు రెడ్డి, గుర్క జైపాల్ యాదవ్, ప్రజా ప్రతినిధులు పాల్గొని శుభాకాంక్షలు తెలి పారు. అనంతరం గ్రామంలో కనుల పండువగా తీజ్ వేడుకలు పెద్ద ఎత్తున 9ఖిఖి రోజులు సీత పండగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పండగ వేడుకలు సంబరాలకు రాజకీయ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు. నాయకులు మహిళల చిననలు పెద్దలు తారతమ్యం లేకుండా పెద్దలు, నాయకులు, కార్య కర్తలు, అభిమానులు, యువకులు సైతం వినూత్న రీతిలో తండా యువత పెద్దలకు ఆకర్షణీయమైన దుస్తులు ధరించి మహిళలు తీజ్ పండుగ వేడుకలు సందర్భంగా చివరి రోజుకు ఆనందోత్సాహాలతో తండా వాతావరణం ఆటల, పాటల గిరిజన నృత్యాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. పండగ వేడుకల్లో ఉత్సాహంగా జరుపుకున్నారు. తీజ్ వేడుకలు చూడటానికి తండోప తండాలుగా కదిలి రోడ్డు నిండి మారుమ్రోగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశానికి తీజ్ పండుగ గిరిజనులకు ఎంతో ఆనందకరమైనదని అన్నారు. తెలంగాణ సంస్కృతి ప్రపంచానికి దాటిన లంబాడి ఆనవాయితీగా వస్తున్న మొలకల పండుగ తీజ్ ప్రపంచ దేశానికి ఆదర్శంగా నిలవాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఆడపిల్లలు చిన్నలు, పెద్దలు అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో పిల్లలు ఉయ్యాలలో ఆడుతూ ప్రత్యేక పాటలు పాడుతూ నృత్యం చేస్తూ కార్యక్రమం విశేషంగా ఆకట్టుకున్నది. గోధుమలు చిన్న చిన్న బుద్దిలలో మట్టి ఎరువు వేసి ప్రత్యేక పాటలు పాడుతూ రోజు మూడు పూటలు నీళ్ల పోస్తూ మొలకెత్తు మొలకలను తీజ్ అన్నారు. పండుగ కేవలం పెళ్లికాని ఆడపిల్లలు ప్రత్యేక ఉపవాసాలు ఉండి ఎంతోభక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు. ఉత్సాహాలతో ఎంతో ఆకట్టుకున్నది. చిన్నలు, పెద్దలు తారతమ్యం లేకుండా ఆనందోత్సాహాలతో మునిగితేలుతున్నారు. మొలకల పండగ వాతావరణంలో వది కాలాలపాటు గుర్తుండే విధంగా మారుమోగుతుందన్నారు. ఆయురారోగ్యాలతో వ్యవసాయ రంగంలో పాడిపంటలు అభివృద్ధి రావాలని ఆనాటి నుండి వస్తున్న చరిత్రాత్మకంగా లంబాడి తీజ్ పండగ ఎంతో పవిత్రమైనదని వారన్నారు. కార్యక్రమంలో టి పిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యట గీత నరసింహ, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, వైస్ చైర్మన్ గుడురు భాస్కర్ రెడ్డి, మాజీ జడ్పీటిసి దశరథ్ నాయక్, వైస్ ఎంపిపి ఆనంద్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిచ్చ నాయక్ , బిక్య నాయక్, గుడురు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పెద్దలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల ఉత్సవాలు



**షాబాద్,ఆగస్టు10,ప్రభాతవార్త:**మండలంలోని సంకేపల్లిగూడ, మల్లారెడ్డిగూడ గ్రామాల్లో ఆదివారం మల్లన్న స్వామి బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంకేపల్లి కూడా గ్రామంలో మల్లన్న స్వామి కళ్యాణోత్సవంతో పాటు బోనాల పండగను జరుపుకున్నారు. స్వామివారి కళ్యాణోత్సవంలో చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, మాజీ ఎంపిటిసి కుమ్మరి చెన్నయ్య, గుండాల అశోక్, రాజేందర్ రెడ్డి, రాహుల్, సుభాష్ రెడ్డి, అత్తిలి శ్రీనివాస్రెడ్డి,శేఖర్మహేష్,రఫిక్,సూర్య,విఠల్ పాల్గొన్నారు ు

## దు ర్వాసనతో జనం ఉక్కిరిబిక్కిరి



నందిగామ ఆగస్టు 10 ప్రభాతవార్త నందిగామ మండలం ధన్సింగ్ తండా శివారులో పరిశ్రమల నుండి తెచ్చిన వ్యర్థ పదార్థాలు నిప్పట్టించడంతో పరిసర ప్రాంతాల్లో ఉన్న గిరిజనులు దుర్వాసనతో కూడిన పొగతో ఉక్కిరి బిక్కిరి అయ్యారు. ఈ పొగ దట్టంగా వ్యాపించడంతో 44వ బైపాస్ జాతీయ రహదారిపై వచ్చిపోయే వాహనదారులకు ఇబ్బందులు ఎదురయ్యాయి. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సంబంధిత శాఖ అధికారులు రహదారి పక్కన, జనవాసాల మధ్య వ్యర్థాలకు నిప్పంటించకుండా.చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### నిరుపేదలకు సేవచేయటమే హోప్ ఫౌండేషన్ లక్ష్యం

**శేరిలింగంపల్లి, అగష్టు 10 ప్రభాతవార్త**

నిరుపేదలనుఆదుకోవడమే లక్ష్యంగా తమదైన సేవలందిస్తున్నామని హోప్ ఫౌండేషన్ ఛైర్మన్ కొండ విజయ్ కుమార్ అన్నారు. హోప్ ఫౌండేషన్ 10వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారంచందానగర్లో ఘనంగా నిర్వహించారు. భాగంగా పేదలకు టిఫెన్ బాక్స్,టిఫెన్ బ్యాగ్లను అందజేశారు. అనంతరంహోప్సభ్యులతో కలిసి కేక్ట్చేశారు. ఈసందర్భంగా కొండ విజయ్కుమార్ మాట్లాడుతూ.. పేదరికంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఎంతోకొంత సేవ చేయాలనే ఆలోచనతో హోప్ ఫౌండేషన్ను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. పదేళ్లగా తమవంతు సామాజిక సేవాకార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. తమ ఫౌండేషన్ ద్వారా రానున్న రోజుల్లో మరింతగా సామాజిక సేవలను విస్తృతం చేయనున్నట్లు కొండ విజయ్ వెల్లడించారు.లో ఫౌండేషన్ సభ్యులు అపర్ణ,సందీప్, లయన్స్ క్లబ్ సభ్యులు మహిపాల్రెడ్డి, గాలి కృష్ణ,మధుసూధన్రెడ్డి, భీంరావు,మారం వెంకట్,నూకలసందీప్,బర్కమల్లేశ్యాదవ్, విజయ్భాస్కర్, విష్ణుమూర్తి, అవేజ్ తదితరులు పాల్గొన్నారు.

### .ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

**షాబాద్, ఆగష్టు 10, ప్రభాతవార్త**

:షాబాద్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన మండి హౌస్, రెస్టారెంట్ ను చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందజేసి మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ గారు, మాజీ ఎంపిటిసి అశోక్, అన్వర్, రాహుల్, సుభాస్ రెడ్డి , శ్రీనివాస్ , రఫీక్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఫోటో 05రెస్టారెంట్ ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య, గ్రంథాలయాల సంస్థ జిల్లా చైర్మన్ మధుసూదన్ రెడ్డి తదితరులు

## బోనాలకు ఆర్థిక సహాయం



తలకొండపల్లి ఆగస్టు 9, ప్రభాతవార్త:తలకొండపల్లి మండల పరిధిలోని గట్టిప్పలపల్లి గ్రామంలో నిర్వహించే బోనాల ఉత్సవాలకు గ్రామ మాజీ సర్పంచ్ జూలం జయమ్మ వెంకటయ్య 3000, బి ఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ 3000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గ్రామంలో ప్రజా ప్రతినిధులు లేకపోవడంతో గ్రామంలోని దేవతలకు బోనాలు నిర్వహించేందుకు అయ్యే ఖర్చును వ్యక్తిగతంగా తాము అందజేస్తున్నట్లు వారు తెలిపారు. గౌడ కులస్తులు, పోచమ్మదేవతబోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని, గ్రామంలోని ప్రజలందరూ ఐక్యమత్యంతో గ్రామదేవతలను పూజించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు

## రైతు భిమాకు ధరకాస్తు చేసుకోండి

జిల్లేడు చౌదరిగూడెం, అగస్టు, 09, (ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన రైతులు రైతు భీమా కోసం ధరకాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాజేందర్రెడ్డి తెలిఏపారు. 18సంవత్సరాల నుంచి 59సంవత్సరాల వయసు గల వారు మాత్రమె ధరకాస్తు చేసుకోవాలని ఆయన పెర్కోన్నారు. జూన్ 5వ తేది 2025సంవత్సరం నాటికి కొత్త పాసు బుక్కు పొందిన రైతులు రైతుభీమా కోపం ధరకాస్తు చేసుకోవాలని ఆయన తెలిఏపారు. ఇదివరకు ధరకాస్తు చేసుకున్న రైతులు మల్లి ధరకాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని ఆయన పెర్కోన్నారు. కొత్తగ ధరకాస్తు చేసుకునే రైతులు అగస్టు 13వ తేదిలోపు సబందిత వ్యవసాయ అధికారులను సంప్రదించాలని ఆయన తెలిపారు. మరిన్ని వివరాల కోసం పోన్ నెంబర్లు 6305920234,6305920235, 6305920236లను సంప్రదించాలని ఆయన తెలిపారు.

# ధర్మాన్ని కాపాడవలసిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

వక్తఅడికేకార్తిక్

పెద్దేముల్, ఆగస్టు 10, ప్రభాతవార్త: హిందు ధర్మ పరిరక్షణకు ముఖ్యంగా యువత నడుం బిగించాలని హనుమాన్ కథ వాచక్ వక్త అడికే కార్తిక్ పిలుపునిచ్చారు.పెద్దేముల్ మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలోహనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం గత 24 వారాలుగా కొనసాగిస్తు 25వ వారంలోఅడుగిడుతున్న శుభ సందర్భంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా వక్త అడికే కార్తిక్ హజరై మాట్లాడుతూ సనాతన ధర్మాన్నికాపాడవలసిన భాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని అన్నారు. చిన్నారులకు చిన్నప్పటి నుంచే హనుమాన్ చాలీసా పారాయణం చేయంచడం వల్ల మన ధర్మం తెలుసుకొని పెద్ద వారయ్యాక ధర్మాన్ని కాపాడుతారని అన్నారు.

విశ్వహిందు పరిషత్ భాస్కర్ మాట్లాడుతూ చిన్నారులు చిన్నప్పటి నుంచే భక్తి భావాన్ని అలవర్చుకొని సన్మార్గంలో నడవాలని అన్నారు. హనుమాన్ చాలీసా పారాయణం చేయడం వల్ల మానసిక ప్రశాంతతతో పాటు మనకున్న భాధలు దూరమవుతాయనిఅన్నారు. మాజీ యంపిటిసి, ఆర్మి రిటైర్డ్ ఉద్యోగి విద్యాసాగర్ మాట్లాడుతూ సైన్యంలో



చిన్నారులతో వక్త అడికే కార్తిక్

పనిచేసి దేశ సేవ చేయడంలో ఎంత సంతోషం ఉంటుందో ధర్మాన్నికాపాడినప్పుడు అంతే సంతోషంగా ఉంటుందని అన్నారు. చిన్నారి ఆద్య గుప్తా చూడకుండా హనుమాన్ చాలీసా పారాయణం చేయడం అందరిని ఆశ్చర్యానికిగురి చేసింది. చిన్నారి ఆద్యకు వక్త అడికే కార్తిక్ తనవంతుగా బహుమతిని అందజేశారు. ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి కమిటి సభ్యులుధన్యవాదాలు తెలిపారు.

# రంగాపూర్ లో క్రికెట్ మైదానం ఏర్పాటు

**నందిగామ ఆగస్టు 10 ప్రభాతవార్త :** క్రీడలతో శారీరక పెరుగుదలతో పాటు మానసిక ప్రశాంతత, పొందవచ్చనీ విక్టరీ స్పోర్ట్స్ క్లబ్ మేనేజర్ బి కృష్ణ యాదవ్ అన్నారు. ఆదివారం నందిగామ మండలం రంగాపూర్ గ్రామ శివారులో తోట సత్యనారాయణ బ్రదర్స్ ఏర్పాటుచేసిన క్రికెట్ మైద్నాన ప్రారంభోత్సవ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రాంతాలలో క్రీడల్లో ప్రతిభా పాటవాలు ఉన్న వారికిసరైనప్రోత్సాహము, ఆదరణ లేక వెనకబడి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ అంతర్జాతీయస్థాయిలో క్రీడాకారులు రాణించ డానికి గ్రామీణ ప్రాంతాల్లో తోట సత్యనారాయణ బ్రదర్స్ క్రీడామైదానం ఏర్పాటు చేయడం అభినందనీ యమని అన్నారు. యువక్రీడాకారులకు ఈ స్టేడియం భవిష్యత్తులో ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ పూజల్లో తోట సుధాకర్, ఆవుల ఆంజనేయులు, కాంగ్రెస్ సీనియర్



క్రికెట్ స్టేడియాన్ని ప్రారంభిస్తున్న తోట సత్యనారాయణ

నాయకుడు బి.జంగయ్య గౌడ్, తోట కుటుంబ సభ్యులు, ఉన్నారు.

ఎ

## ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తలకొండపల్లి ఆగస్టు 10, ప్రభాతవార్త:**తలకొండపల్లి మండల కేంద్రంలో శనివారం నాడు యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రకంటి శివకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆవిర్భాగ వేడుకలను తలకొండపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దోకూరు ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ పార్టీ ఏర్పడి 65 సంవత్సరాలు నడుస్తుందని, దేశంలోని యువతుల హక్కులు వారి విధులు ప్రభుత్వాలు నెరవేర్చేందుకు యువజన సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు చేసినట్టు ఆయన అన్నారు. అనంతం సీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం మండల అధ్యక్షులు ఇంద్రకంటి శివకుమార్, మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజేందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దోకురి ప్రభాకర్ రెడ్డి, నాయకులు శ్రీశైలం, రేన్ రెడ్డి, దేవిడ్, కృష్ణ , అజీమ్, రవీందర్ యాదవ్ , ప్రకాష్ గౌడ్ వెంకటేష్ సురేష్ సాయి రమేష్ తదితరులున్నారు



## హర్ ఘర్ తిరంగాను విజయవంతం చేయాలి



ఘట్కేసర్, ఆగష్టు 10, ప్రభాతవార్త: ఈనెల 11 నుంచి 14 వరకు చేపట్టనున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గిరిజనమోర్చ జాతీయ కార్యవర్గసభ్యులు -తమిళనాడు ఇంచార్జ్ నానావత్ బిక్కునాయక్ పిలుపునిచ్చారు. పోచారం మున్సిపల్ సంస్కృతి టౌన్షిప్లో ఆదివారం పోచారం మున్సిపల్ బిజెపి అధ్యక్షులు నానావత్ సురేశ్నాయక్ అధ్యక్షతన హర్ ఘర్ తిరంగాపై కార్యశాలను నిర్వహించారు. బిక్కునాయక్ హజరై మాట్లాడుతూ నాయకులకు తిరంగా పండుగపై పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఈనెల 12న తిరంగా ర్యాలీ, స్వాతంత్ర సమరయోధుల స్థూపాలు, అమరవీరుల స్థూపాలు శుద్ధి చేసి పూలదండలతో నివాళులు అర్పించాలని నిర్ణయించారు. నాయకులు ఇంటింటికి జాతీయజెండాలు పంపిణీ చేసి పతాకాన్ని ప్రజలు తమ ఇళ్లపైన ఎగురవేసే విధంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈసమావేశంలో నాయకులు గొంగళ్ల బాలేశ్, ధరావత్ తోర్యనాయక్, కనకాచారీ, గిరి, గొరిగె శ్రీనివాస్, కోన మల్లేశ్, రేతి వెంకటేశ్, గంజి వంశీకుమార్, బండారి రవిశంకర్, నూతన్మిశ్రా, కవిత, అనిల్చారీ, శ్రీనివాస్రెడ్డి, విజయ, నజీర్ పాల్గొన్నారు.

## అమ్మవారికి సుదర్శన్రెడ్డి పూజలు..సన్మానం

ఘట్కేసర్, ఆగష్టు 10, ప్రభాతవార్త: తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బోనాల ఉత్సవాలు ప్రతీకగా నిలుస్తాయని బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు-ఘట్కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ కొర్రెములలో ఆదివారం జరిగిన బోనాల ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. పోచమ్మ, మహంకాళీ అమ్మవార్లను ఆయన దర్శించుకొని పూజలు చేయగా నిర్వహకులు శాలువా, పూలదండలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ వరిగంటి కవితగౌడ్, యువమోర్చ జిల్లా అధ్యక్షులు బండారు పవన్రెడ్డి, నాయకులు పోలగోని మహేశ్గౌడ్, జగదీష్గౌడ్, ఉదయ్, శివాజీ, జానకీరామ్, నవీన్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.



## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ఘట్కేసర్, ఆగష్టు 10, ప్రభాతవార్త: పేదలకు కార్పొరేట్ వైద్యం 50 శాతం రాయితీపై అందిస్తున్న నీలిమ ఆసుపత్రి సేవలు అభినందనీయమని పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ సంస్కృతి టౌన్సిప్లో ఆదివారం నీలిమ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు, సిబ్బంది ప్రజలకు వైద్య పరీక్షలు చేసి ఆరోగ్యంపై పలు సూచనలు చేశారు. మాజీ చైర్మన్ శిభిరాన్ని సందర్శించి బిపి పరీక్ష చేయించుకున్నారు. ఈసందర్భంగా ఆయన చేతుల మీదుగా రోగులకు ఉచిత మందులు, 50 శాతం రాయితీ ఆరోగ్యకార్డులను అందజేశారు. ఇప్పటిటి వరకు నీలిమ ఆసుపత్రి వారు 108 ఉచిత వైద్య శిభిరాలను ఏర్పాటు చేసి పేదప్రజలకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్నారని, ప్రతినెలా గర్భిణీలకు నీలిమ 9 కార్డు ద్వారా ఉచిత మందులు, తక్కువ ధరలకు చికిత్స కల్పిస్తున్నారని తెలిపారు. పేదల కోసం కార్పొరేట్ వైద్యం అందిస్తున్న నీలిమ ఆసుపత్రి యాజమాని-జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్రెడ్డి సేవలను ప్రజలు



సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈశిభిరంలో మాజీ కౌన్సిలర్-సంస్కృతి టౌన్షిప్ అధ్యక్షులు బెజ్జంకి హరిప్రసాదవ్రావు, నీలిమ ఆసుపత్రి సిబ్బంది అశిష్, ఎడ్ల భరత్రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నార

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాల ఉత్సవాలు

ఘట్కేసర్,ఆగష్టు10, ప్రభాతవార్త: తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బోనాల ఉత్సవాలు అద్దం పడుతాయని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ కాచవానిసింగారం, ముత్వెల్లిగూడ, కొర్రెములలో ఆదివారం బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామదేవతల ఆలయాలను మామిడి తోరణాలు, వివిధ రకాల పూలతో అలంకరించారు. మహిళలు మట్టికుండలను పసుపు, కుంకుమ, వేపాకులతో బోనాలను తయారీ చేసి డప్పుశబ్దాల మధ్య ఊరేగింపుగా తీసుకువెళ్లి అమ్మవార్లకు నైవేద్యం సమర్పించారు. ప్రజలు పోచమ్మ, మహంకాళీ, ఎల్లమ్మ, మైసమ్మ అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, సీఎంఆర్ హెల్త్సిటి చైర్మన్ డాక్టర్ భద్రారెడ్డిలతో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్ని అమ్మవార్లను దర్శించుకోగా శాలువాలతో సన్మానించారు. యువకులు బ్యాండ్ మేళాలతో నృత్యాలు చేస్తూ తొట్టెల ఊరేగింపు జరిపి అమ్మవారి ఆలయాలకు సమర్పించారు. ఈకార్యక్రమంలో మాజీ మేయర్ జక్కా వెంకట్రెడ్డి, ఎంపిపి బండారి శ్రీనివాస్గౌడ్, మాజీ జడ్పీటీసీ మంద సంజీవరెడ్డి, మున్సిపల్ మాజీ వైఎస్చైర్మన్ నానావత్ ఒరెడ్డియానాయక్, మాజీ సర్పంచులు వరిగంటి కవిత వెంకటేశ్గౌడ్, పసుమాల



క్రిష్ణ, కొంతం వెంకట్రెడ్డి, వంగూరి శివశంకర్, మాజీ ఎంపిటిసిలు బొడ్డు వినోద, నాగులపల్లి రమేశ్, మంకం రవి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ మాజీ డైరక్టర్ వన్నాలకొండల్రెడ్డి, మాజీకౌన్సిలర్ బండారి అంజనేయులు, మాజీ ఉపసర్పంచులు కందుల రాజు, బొడ్డునాగార్జున్, మాజీవార్డుసభ్యులుయరుకల దుర్గరాజుగౌడ్, పసుమాలబాలరాజు,నాయకులు బీష్మగౌడ్, బద్దం జగన్మోహన్రెడ్డి, నల్లవెల్లి శేఖర్, కుక్కునూరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు గుండ్లపోచంపల్లిలో తిరంగా ర్యాలీ

**మేడ్చల్, ఆగస్టు 10. ప్రభాతవార్త :** హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలో భాగంగా ఆదివారం బీజేపీ రాష్ట్ర నాయకులు శ్రీ పట్లోళ్ల విక్రంరెడ్డి కార్యాలయంలో గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యశాల నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు కావేరి శ్రీధర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నేడు ఉదయం జిల్లాపరిషద్ పాఠశాల విద్యార్థులతో తిరంగా ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల విక్రంరెడ్డి, మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు దొడ్ల మల్లికార్జున్, అమరం సరస్వతి, పార్టీ ప్రధాన కార్యదర్శులు జైతువాలా కృష్ణ, చింతలపూడి రామారావు, ఉపాధ్యక్షులు వసంత్ రెడ్డి, మలిగే శ్రీకాంత్, వెంకటేష్, మహిళమోర్చ అధ్యక్షురాలు బట్టికడి నవనీత, నాయకులు చంచల సురేష్ ముదిరాజ్, మధుసూదన్ రెడ్డి, బ్రిజు గోపాల్, అభిలాష్, ప్రవీణ్, శాంతన్ రెడ్డి పాల్గొన్నారు.
10

## నాయిని యాదగిరికి మైనంపల్లి పరామర్శ


నాయిని యాదగిరిని పరామర్శిస్తున్న దృశ్యం

**గజ్వేల్, ఆగస్టు 10 ప్రభాతవార్త :** సీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి మాతృమూర్తి నాయిని పెద్ద మల్లమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అదివారం నాయిని యాదగిరి నివాసంకి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యాదగిరిని అధైర్య పడకు నీకు అండగా ఉంటానని హామి ఇచ్చారు. ఆయన వెంట ఆత్మకమిటీ చైర్మన్ మల్లారెడ్డి,డైరెక్టర్ క్యాసారం బాబా మామిడి కృష్ణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మనోహరాబాద్ మాజీ సర్పంచ్ మహిపాల్‌రెడ్డి,మైనార్టీ నాయకులు ఇక్బాల్, న్యాయవాది గోపాల్, జిల్లా ఎస్సీసెల్ నాయకులు విజయ్ తదితరులు ఉన్నారు.

## బీజేపీ నాయకులకు రాఖీ కట్టిన మాజీ కౌన్సిలర్ సరస్వతి

**మేడ్చల్, ఆగస్టు 10. ప్రభాతవార్త :** బిజెపి నాయకులకు రాఖీలు కట్టిన కౌన్సిలర్, అమరం సరస్వతి మోహన్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు బట్టి కాడి నవనీమేడ్చల్ రూరల్ రాష్ట్ర నాయకులు, మాజీ అధ్యక్షులు పట్లోళ్ల విక్రం రెడ్డి గారికి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంజిత్ మోహన్ కి, అసెంబ్లీ కన్వీనర్ అమర మోహన్ రెడికి, మున్సిపల్ అధ్యక్షుడు కావేరి శ్రీధర్ గారికి మాజీ కౌన్సిలర్ మల్లికార్జున్ గారికి, జనరల్ సెక్రెటరీ రామారావు, కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ వసంత్ రెడ్డి, శ్రీకాంత్, పదాధికారులు శక్తి కేంద్ర ఇన్చార్జిలు బూత్ అధ్యక్షులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది



## హర్ ఘర్ తిరంగా విజయవంతం చేయాలి

### మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షురాలు శైలజా హరినాథ్



మేడ్చల్, ఆగస్టు 10. ప్రభాతవార్త : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని చేపడుతున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మేడ్చల్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షురాలు శైలజా హరినాథ్ కోరారు. మేడ్చల్ పట్టణంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షురాలు శైలజ ఆధ్వర్యంలో పార్టీ కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు మేడ్చల్‌లో నిర్వహించనున్న హర్ ఘర్ తిరంగా ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జాతీయ జెండా ప్రత్యేకతను చాటి చెప్పే ఉద్దేశంతో నిర్వహించబోయే ఈ ర్యాలీ నేడు ఉదయం 9 గంటలకు మేడ్చల్ బాలుర ప్రభుత్వ పాఠశాల నుంచి ప్రారంభమవుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడానికి పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని దేశభక్తిని చాటుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి బీజేపీ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యులు రాగం అర్జున్, పార్టీ మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు జాకట ప్రేమ్ దాస్, వంశీ విజయ్, నాయకులు మైసరి రాజు, బొజ్జ రాఘవ రెడ్డి, వేలూరి సంతోష్, హేమలత రెడ్డి, మహేష్ గౌలికర్, వంశీధర్ రెడ్డి, నర్సింగ్ రావు, దొంతరబోయిన సాయికుమార్, అనిత, శోభారాణి, నరేందర్, కేశవరెడ్డి, పవన్, వెంకటేష్, పురుషోత్తం, జాకట బాబు రాజు భారత్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా గాయకుడు గద్దర్‌కు నివాళులు



ఘట్‌కేసర్, ఆగష్టు 10, ప్రభాతవార్త: సమాజంలో అంటరానితనం, అస్పృశ్యత నిర్మూలనకు కృషి చేసి సమానత్వం చాటిన మహనీయుడు అంబేద్కర్ అని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు కడప రవీందర్ అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 226వ వారం నిత్యపూలమాళ కార్యక్రమం నిర్వహించారు. పీబీఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త ఎం.అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో రవీందర్ విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. యువత అంబేద్కర్ ఆలోచనా విధానానికి అనుగుణంగా కుల, మత, ప్రాంత, లింగ వివక్ష లేకుండా ప్రబుద్ధభారత్ నిర్మాణానికి పాటుపడాలని కోరారు. ప్రజాయుద్ధనౌక గద్దర్ 2వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించగా అరుణ్‌కుమార్ ప్రజాగాయకుడు గద్దర్ జీవితచరిత్రను తెలియజేశారు. అనంతరం భారత రాజ్యాంగ పీఠికపై అందరూ ప్రమాణం చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు బండారు రాందాసు, చల్లాపురం నారాయణ, జగదీష్, గంగారాం అంజయ్య, డి.శ్రీకాంత్,మహేశ్వరీ, డి.శ్రీకాంత్, డి.సిద్దయ్య, కృష్ణంరాజు, సి.ఉపేందర్, విష్ణు వివేక్, లలిత్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



**మేడ్చల్,ఆగస్టు 10ప్రభాతవార్త :** భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభల వాల్‌పోస్టర్‌ను ఆదివారం మేడ్చల్ పట్టణంలో ఆ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మహాసభల గౌరవాధ్యక్షుడు డి.జి.సాయిల్ గౌడ్, ఏఐటియుసి రాష్ట్ర నాయకుడు కే రవిచంద్రన్‌లు విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సి.పి.ఐ పార్టీ కార్మికులు, కర్షకుల హక్కుల కోసం నిరంతర పోరాటం చేస్తున్న పార్టీగా, ప్రజా ఉద్యమాలను బలోపేతం చేసుకుంటూ నిత్యం నిర్మాణం ఉన్న పార్టీగా ప్రజా ఆకాంక్షలకు మద్దతుగా నిలిచిందని అన్నారు. శత జయంతి ఉత్సవాలకు మేడ్చల్‌లోని పార్టీ అభిమానులు, ప్రముకులు, వ్యాపారవేత్తలు ఆర్థికంగా తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మేడ్చల్ మండల కార్యదర్శి నారెడ్డి శశిధర్ రెడ్డి, అల్వాల్ మండల కార్యదర్శి ఏ.బాబు, షామీర్పేట్ మండల కార్యదర్శి డి.జి.నరేందర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్‌లో వ్యక్తి అదృశ్యం

**ఘట్‌కేసర్, ఆగష్టు10,ప్రభాతవార్త:** కోళ్లఫారంలో ఎలక్ట్రిషన్ పనిచేస్తున్న ఓవ్యక్తి అదృశ్యమైన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ మున్సిపల్ గట్టుమైసమ్మ గుట్ట వద్ద ఉన్న దామోదర్‌రెడ్డి కోళ్లఫారంలో ఎగిడి రామకృష్ణ (45) ఎలక్ట్రిషియన్‌గా పనిచేస్తున్నాడు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపూర్ జిల్లా వజ్రకరూర్‌కు చెందిన రామకృష్ణ ఘట్‌కేసర్‌కు వలసవచ్చి భార్య పిల్లలతో కలిసి కోళ్లఫారంలో పనిచేస్తున్నారు. ఈనెల 5వ తేదీ సాయంత్రం 6 గంటలకు అతని ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబసభ్యులు అంతటా వెతికినా రామకృష్ణ ఆచూకి లభించకపోవడంతో భార్య ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. రామకృష్ణ క్రీమ్‌కలర్ చొక్కా, నల్ల రంగుప్యాంటు ధరించి ఉన్నాడని ఎత్తు 5.2 అడుగులు ఉండగా చేతిపై టీటూ ఉందని, వేరే మహిళతో సంబంధం ఉండగా ఆమెతో వెళ్లిపోయి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఎస్ఐ శేఖర్ తెలిపారు.

# జన ఔషధి గిడ్డంగిసెంటర్‌ను ప్రారంభించిన.. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

### గ్రవర్నర్‌కు ఘన స్వాగతం పలికిన.. మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే బి.లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు**


గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మకు కలెక్టర్ మనుచౌదరి ఘనంగా స్వాగతం పలికిన దృశ్యం


ఉప్పల్‌లో కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే బి.లక్ష్మారెడ్డి, కలెక్టర్ మనుచౌదరి, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేల,తదితరుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 10, ప్రభాతవార్త**
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని ఉప్పల్‌లో ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి పరియోజన గిడ్డంగి సెంటర్‌ను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రారంభించారు. ఆదివారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని ఉప్పల్‌లో పిఎంబిఐ-లార్వెన్ జన ఔషధి డిస్ట్రిబ్యూషన్ అండ్ మార్కెటింగ్ గిడ్డంగి సెంటర్‌ను గవర్నర్ విచ్చేసి లాంఛనంగాప్రారంభించారు.

గిడ్డంగిని ప్రారంభించటానికి విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మకు మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఘనంగా స్వాగతం పలికారు. దీనిలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్, భేతిసుభాష్‌రెడ్డి,పలువురు పాల్గొని గవర్నర్‌కు స్వాగతం పలికారు. ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి పరియోజన (పిఎంబిజెపి) అనేది ప్రజల ఆరోగ్య అవసరాలు, ఖరీదైన బ్రాండెడ్ ఔషధాల మధ్య ఉండే అంతరాన్ని తగ్గించే విప్లవాత్మక కార్యక్రమం అని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రశంసించారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి పరియోజన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి విప్లవాత్మక మార్పులు తీసుకరావటం జరుగుతుందన్నారు. ఉప్పల్‌లో ఈ గిడ్డంగి ఏర్పాటు చేసి జన ఔషధి సరఫరాకు వెన్నెముకగా నిలుస్తుందని చవకైన మందులు, శస్త్ర చికిత్స పరికరాలను రాష్ట్రంలోని దూరప్రాంతాలకు వేగంగా సమర్థవంతంగా చేరేలా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ మనుచౌదరి, కొందరు బిజెపి ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్, భేతిసుభాష్‌రెడ్డి, సంబంధిత అధికారులు, నాయకులు, పలువురు పాల్గొన్నారు.

## శ్రీరాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు


శ్రీరాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు పూజలు జరిగిన దృశ్యం

**శామీర్‌పేట,ఆగస్టు 10,ప్రభాతవార్త:**
తూంకుంటలోని శ్రీగాయిత్రీమాత క్షేత్రంలో శ్రీరాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు రెండవ రోజున ఘనంగా జరిగాయి. ఆదివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని శ్రీగాయిత్రీ మాత క్షేత్రంలో శ్రీరాఘవేంద్రస్వామి 354వ ఆరాధనోత్సవాలు రెండవ రోజున ఘనంగా జరిగాయి.

ఆలయవ్యవస్థాపకులు ఎస్ఎల్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో ఆరాధనోత్సవాలు మూడు రోజుల పాటు జరుగుతున్నాయి. వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య ప్రధాన అర్చకులు రాఘవేంద్రస్వామి పండితుడు స్వామి వారికి పూజలు నిర్వహించారు.

శ్రీరాఘవేంద్రస్వామి బృందావనానికి నిర్మాల్య విసర్జన, ఫలపంచామృత అభిషేకం, పాదపూజ, కనకాభిషేకం, తులసి అర్చన, హస్తోదకం, తీర్థప్రసాద వితరణ, భోజనం కార్యక్రమంను నిర్వహించారు. సాయంత్రం పల్లకిసేవా, రథోత్సవం, అష్టావధాన సేవా, మంగళహారతి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల భక్తులతో పాటు నగరంలోని పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొని శ్రీస్వామి వారిని (సేవించారు) దర్శించుకున్నారు.ఇక సోమవారం మూడవ రోజు సాయంత్రం శ్రీరాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు ముగియనున్నాయి.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు

**(నందిగామ ఆగస్టు 10 ప్రభాతవార్త).** నందిగామ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, మాజీ సింగిల్ విండో చైర్మన్ రేగొండ రవీందర్ రెడ్డి సువర్ణ దంపతుల కుమార్తె డాక్టర్ స్వాతి వివాహం క్లాసిక్ కన్వెన్షన్ త్రీ లో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు షాద్నగర్ ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, ఎమ్మెల్సీలు ఎన్ నవీన్ కుమార్ రెడ్డి, కూచికుల దామోదర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చెవులపల్లి ప్రతాప్ రెడ్డి, బక్కని నరసింహులు,మాజీ ఎంపీపీలు ఏం శివశంకర్ గౌడ్,జె గోపాల్ గౌడ్, పలువురు ఆశీర్వదించారు.

అనంతరం కప్ని ప్యాలెస్ లో జరిగిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లె అశోక్ గౌడ్ జ్యోతి దంపతుల కుమారుడు ఉత్తేజ్ గౌడ్ వివాహ వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించారు. వేడుకలోమాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, దేపల్లె కుమార్ గౌడ్, చంద్రపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, కాంగ్రెస్ నాయకులు పసుల బుచ్చయ్య, దంగు శ్రీనివాస్ యాదవ్ ,కావలి కృష్ణ, బి జంగయ్య గౌడ్, బి కృష్ణ యాదవ్, బుగ్గ శ్రవణ్, ముబారక్ ,పలువురురాజకీయ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, న్యాయవాదులు,



## రైతు బీమా కోసం దరఖాస్తుల స్వీకరణ

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
రైతు బీమా పథకానికి కొత్త పట్టాదార్ పాసు పుస్తకాలు పొందిన రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఈనెల 13న ఆఖరు తేదీగా ప్రభుత్వం నిర్ణయించింది. అయితే 12వ తేదీలోగా దరఖాస్తులు అందజేయాలని అధికారులు సూచిస్తున్నారు. వాటి పరిశీలన తదితర అంశాలపై కసరత్తు చేయనున్నారు. పథకం ఆరంభంలో దరఖాస్తు చేసుకున్న రైతుల బీమాను ఆటోమెటిగ్గా అధికారులే రెన్యువల్ చేస్తారు. ఒకవేళ పథకం కింద ఉన్న రైతు మృతి చెందినట్లయితే నామినీగా ఉన్న వారి కుటుంబ సభ్యుల నుంచి ఆధార్, పట్టాపాస్ పుస్తకాల జిరాక్స్ కాపీలను సమర్పించాలి. జూన్ 5 నాటికి కొత్త పాస్ పుస్తకాలు పొందిన రైతులే బీమా పథకానికి అర్హులని తెలిపారు. ఇది వరకు రైతుబీమా చేసుకోని వారై ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునే రైతుల వయోపరిమితిని 59 ఏళ్లుగా ఖరారు చేసిన విషయం తెలిసిందే. ఆధార్ కార్డులో 18 నుంచి 59 ఏళ్ల వయసు గల రైతులు బీమా చేసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి రాజారత్నం సూచించారు. కొత్త పాస్‌బుక్ వచ్చిన రైతులు సమీప మండల వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద ముందుగా దరఖాస్తు ఫారం పొందాలి. రైతు పట్టాదార్ పాస్‌బుక్ లేదా జిరాక్స్ (తహశీల్దార్ నుంచి డిజిటల్ సంతకం అయిన డీఎస్ పేపర్), రైతు ఆధార్ జిరాక్స్, నామినీ ఆధార్ కార్డు తప్పనిసరిగా సమర్పించాలని ఆయన వివరించారు. జిల్లాలో 3,18,462 పట్టాదార్ పాసు పుస్తకాలు ఉన్నాయి. ఇది వరకు 1,44,096 మంది రైతులు ఈ పథకం కింద దరఖాస్తులు చేసుకున్నారు. పాత పాస్‌పుస్తకాలలో ఇంకా 78,609 మంది రైతులు బీమా పథకానికి దరఖాస్తులు పెట్టుకోవాల్సి ఉంది. ఇలా ఉండగా ప్రస్తుతం జిల్లాలో 15,920 కొత్త పాస్ పుస్తకాలు వచ్చాయి. మృతి చెందిన రైతు కుటుంబానికి ప్రభుత్వం రూ.5 లక్షల బీమా డబ్బులు అందజేస్తుంది.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**తలకొండపల్లి ఆగస్టు 9 ,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల మేలుకోసమే పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి అన్నారు. శని వారం నాడు తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామంలో పుట్టి జంగమ్మకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన 60 వేల రూపాయల చెక్కును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో తల కొండపల్లి మండలంలోని అనేక గ్రామాలలోని నిరుపేద ప్రజలకు వైద్యం కోసం ఎక్కువ ఖర్చు కావడంతో సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఎంతోమందికి ఆర్థిక సాయం అందజేసినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎంతోమంది పేద ప్రజలకు లబ్ధి చేకూర్చే అనేక పథకాలు అందుతున్నాయని, పేదలకు 2 00యూనిట్ల విద్యుత్తు, ఉచిత బస్సు సౌకర్యం, రేషన్ కార్డులు అర్హులకు ఇందిరమ్మ ఇల్లు, అందరికీ రైతు భరోసా తదితర పథకాలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పంపిణీ జరుగుతున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. దేవుని పడకలు మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం, నీలకంఠ మంజునాథ్ శశాంక్ దీక్షి త్ పుట్టి సాయి తదితరులు ఉన్నారు

# కోటిపల్లి ప్రాజెక్టుకు జలకళ



### పూర్తిస్థాయి సామర్థ్యానికి ఇంకా ఆరడుగులు
### రెండు రోజులుగా పెరిగిన ఇన్‌ఫ్లో
### యాసంగి సాగు ఖాయం

ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి : ఎట్టకేలకు కోటపల్లి మధ్యతరహా ప్రాజెక్టుకు జలకళ వచ్చింది. మరో రెండ్రోజుల్లో పూర్తిస్థాయి సామర్థ్యానికి చేరుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు ఇన్‌ఫ్లో పెరిగింది. 24 అడుగుల సామర్థ్యం గల కోటపల్లిలో ప్రస్తుత నీటి మట్టం 18 అడుగులకు చేరుకుంది. మర్పల్లి, బంట్వారం, కోటపల్లి మండలాల్లో కురుస్తున్న వర్షాలకు కాల్వల ద్వారా ప్రాజెక్టుకు నీరు చేరుతోంది. ఒకవేళ వర్షాలు ఆగిపోయినా మరో 50 రోజుల పాటు వానాకాలం ఉన్నందున రైతులకు ఉత్సాహంగా ఉన్నారు. ప్రస్తుత నీటి మట్టంతో యాసంగి పంటలు సాగు చేసుకోవచ్చని అధికారులు చెబుతున్నారు. గతంలో 14 అడుగుల వరకు నీరు చేరినా యాసంగి పంటలకు నీటిని విడుదల చేసిన దాఖలాలు ఉన్నాయి. 9,200 ఎకరాల ఆయకట్టు భూములున్న కోటపల్లి ప్రాజెక్టు కింద కుడి, ఎడమ, బేబీ కాల్వలు ఉన్నాయి. ధారూరు, కోటపల్లి, పెద్దేముల్ మండలాల్లో 18 గ్రామాల రైతులు యాసంగి పంటలను పండిస్తారు. వరి, వేరుశనగ, శనగ పంటలను వేసుకుంటారు. జిల్లాలో కోటపల్లి ప్రాజెక్టు సహా పరిగి మండలం లఖ్నాపూర్, యాలాల మండలం జుంటుపల్లి, మోమిన్‌పేట మండలం నందివాగు, వికారాబాద్ మండలం సర్పన్‌పల్లి మధ్యతరహా ప్రాజెక్టులు ఉన్నాయి. తాండూరు మండలం అల్లాపూర్ తదితర చిన్న ప్రాజెక్టుల్లోకి నీరు రావడంతో ఈసారి కూడా యాసంగి పంటలకు ఎలాంటి ఢోకా లేదని రైతు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఉండగా కోటపల్లి ప్రాజెక్టు ఆధునీకరణకు రూ.84 కోట్ల విడుదల చేశారు. శిథిలమైన కాల్వలను, కట్ట, అలుగు తదితర మరమ్మతు పనులు చేపట్టనున్నారు.

